www.vishalabharati.com
epaper:vishalabharati.com
మంగళవారం, హైదరాబాద్
05 సెప్టెంబర్ 2023

# విశాల భారతి
GREATER HYDERABAD
తెలుగు దినపత్రిక



## రామచంద్రాపురం, బండలగూడలో బోనాల జాతర

**పాల్గొన్న నీలం మధు ముదిరాజ్**

రామచంద్రాపురం పట్టణం మందుమూల ఐదుగుల్ల పోచమ్మ జాతరకు ఎన్ఎంఆర్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు నీలం మధు ముదిరాజ్ పాల్గొన్నారు. 5



బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న

## కాట శ్రీనివాస్ గౌడ్

- బండలగూడలో ఘనంగా తొట్టెల ఊరేగింపు
- అమీన్ పూర్ మున్సిపాలిటీలో బద్ది పోచమ్మ-మారెమ్మ అమ్మవార్ల విగ్రహ ప్రతిష్ఠాపన

2



# ఎస్ఎన్ డి పి పనులలో తీవ్ర నిర్లక్ష్యం..

## ముందుకు సాగని ఉప్పల్- నారపల్లి కారిడార్ పనులు

## వరదల భారీ నుండి ప్రజలను రక్షించాలి

**మేడిపల్లి,విశాలభారతి:**

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధిలో నెంబర్ వన్.. అని డబ్బా కొట్టుకుంటున్న పాలక వర్గానికి తేలికపాటి వర్షానికి ప్రధాన రహదారులు కాలనీలో జలమయం అయ్యి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే మాత్రం కండ్లు కనిపిస్త లేవు.. మూడేళ్లుగా వస్తున్న పూర్తవని ఎస్ఎన్ డిపి పనులు ఒకవైపు ఉప్పల్ నారపల్లి ఎలివేటర్ కారిడార్ పనులు పూర్తి కాకపోవడంతో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజలు ప్రమాదాల బారిన పడుతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఈ నేపథ్యంలో పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి స్పందిస్తూ తేలికపాటి వర్షం పడ్డ కార్పొరేషన్ ప్రజలు బిక్కు బిక్కు మంటూ కాలం వెల్లదీస్తున్నారని, మూడు సంవత్సరాల క్రితం సుమారు 110 కోట్ల నిధులతో ప్రారంభమైన ఎస్ ఎన్ డి పి పనులు పూర్తికాక కార్పొరేషన్ లోని కాలనీలు నీట మునిగి ప్రజలు ఇబ్బందులు పడుతుంటే పాలకవర్గం ప్రజా సమస్యలను గాలికి వదిలేసిందని అవేదన వ్యక్తం చేశారు. ఉప్పల్నారపల్లి కారిడార్ పనులు పూర్తికాక నిత్యం రద్దీగా ఉండే వరంగల్ ప్రధాన జాతీయ రహదారి గుంతలమయం కావడంతో వాహనదారులు ప్రజలు ప్రమాదాల బారిన పడుతున్నారని. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు కళ్ళు తెరిచి యుద్ధ ప్రతిపాదికన ఎస్ ఎన్ డి పి పనులు పూర్తిచేసి వరదల బారి నుండి పీర్జాదిగూడ ప్రజలను రక్షించాలని. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరిపై ఒకరు నిందలు వేసుకుంటూ రాజకీయ లబ్ధి కోసం ప్రయత్నాలు మానుకోవాలని అతి త్వరగా ఉప్పల్ నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.



డాక్టర్ పీవీ సత్యనారాయణకు

## ఎంఎస్ స్వామినాథన్ అవార్డు

- ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ప్రిన్సిపల్ సైంటిస్టుగా సత్యనారాయణ
- హైబ్రిడ్ వరి వంగడాల అభివృద్ధిలో కృషికి గుర్తింపు
- రాజేంద్రనగర్ ఐసీఏఆర్ ప్రాంగణంలో అవార్డు ప్రదానోత్సవం

3



## స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలవండి

- అందరం కష్టపడతాం.. గెలిపించుకుంటాం
- నీలం మధుపై బీసీల నుండి పెరుగుతున్న వత్తిడి

5



2

## హడలెత్తిస్తున్న వీధికుక్కలు

- మూగజీవాలను చంపుతున్న శునకాలు.
- లబోదిబోమంటున్న రైతులు.
- సమస్యకు పరిష్కారం చూపేది ఎవరు?



## దివ్యాంగుల వెలుగు దివ్వె సీఎం కేసీఆర్

- దివ్యాంగుల వెలుగు దివ్వె సీఎం కేసీఆర్
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- రూ.500 నుండి 4016 లకు పెన్షన్ పెంచిన మహానేత
- నూతన పెన్షన్ ప్రొసీడింగ్స్ పత్రాల పంపిణీ
- సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

2



# దివ్యాంగుల వెలుగు దివ్వె సీఎం కేసీఆర్

**పటాన్ చెరువిశాలభారతి :** సమాజంలో అత్యంత వివక్షతకు, అపహాస్యాలకు గురవుతున్న దివ్యాంగుల సంక్షేమానికి పెద్దపీట వేయడంతో పాటు 500 రూపాయల పెన్షన్ ను నాలుగు వేల రూపాయలకు పెంచి సీఎం కేసీఆర్ వారి పాలిట వెలుగు దివ్వెగా మారారని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. సోమవారం పటాన్ చెరు పట్టణంలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి దివ్యాంగుల పెన్షన్ లబ్ధిదారుల సమావేశానికి ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ ఇటీవల పెంచిన పెన్షన్ ప్రొసీడింగ్ పత్రాలను దివ్యాంగులకు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ..గత ప్రభుత్వాల హయాంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైన దివ్యంగుల సంక్షేమానికి ప్రణాళిక బద్ధంగా నిధులు కేటాయిస్తూ వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపిన విజనరీ లీడర్ సీఎం కేసీఆర్ అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా వికలాంగులకు 4016 రూపాయల పెన్షన్ అందిస్తూ సీఎం కేసీఆర్ కొత్త చరిత్రకు శ్రీకారం చుట్టారని అన్నారు.

అన్నం పెట్టే చేతికి సున్నం పెట్టవద్దు అన్న సామెతకు అనుగుణంగా.. సబ్బండ వర్గాల సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు, ఎంపీపీలు దేవానందం, ప్రవీణ విజయభాస్కర్ రెడ్డి, జెడ్పిటిసిలు సుధాకర్ రెడ్డి, సుప్రజా వెంకట్ రెడ్డి, కుమార్ గౌడ్, మున్సిపల్ చైర్మన్లు లలితా సోమిరెడ్డి, రోజా బాల్రెడ్డి, కార్పొరేటర్లు మెట్టు కుమార్ యాదవ్, సింధు ఆదర్శ్ రెడ్డి, పుష్ప నగేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, ఆత్మ కమిటీ చైర్మన్ కుమార్ గౌడ్, వివిధ శాఖల అధికారులు, అన్ని స్థాయిల ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, లబ్ధిదారులు పాల్గొన్నారు.






# నిరుపేదల ఆరోగ్యానికి భరోసా సీఎంఆర్ఎఫ్

**షాద్ నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్.**

**షాద్ నగర్,విశాలభారతి:** నిరుపేదల ఆరోగ్యానికి తెలంగాణ రాష్ట్రప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా భరోసా కల్పిస్తుందని షాద్ నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు.షాద్ నగర్ పట్టణంలోని వివిధ కాలనీలకు చెందిన లబ్ధిదారులకు మంజూరైన సీ.ఎం సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ సోమవారం అందజేశారు.రైతు కాలనీకి చెందిన భీంమేంద్ర కుమార్ వర్మ రూ. 50వేల ఐదు వందలు,గాంధీ నగర్ కాలనీకి చెందిన పి.మోహన్ రెడ్డి రూ. 60వేలు,భాగ్యనగర్ కాలనీకి చెందిన పి.శ్రీనివాస్ గౌడ్ రూ. 50వేలు,అమీనా కౌసర్ రూ. 60వేల చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని, అదేవిధంగా కార్పొరేట్ వైద్యశాలలో నాణ్యమైన వైద్యం పొందే అవకాశం లభించిందన్నారు.రాష్ట్రప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం విషయంలో పూర్తి భరోసా కల్పిస్తోందన్నారు.కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వం, మున్సిపల్ వైస్ చైర్మన్ నటరాజన్, నాయకులు పాల్గొన్నారు.

# హడలెత్తిస్తున్న వీధికుక్కలు

**షాద్ నగర్-విశాలభారతి:**

గ్రామాల్లో పొలాల వద్ద కట్టేస్తున్న మూగజీవాలే లక్ష్యంగా కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. పొలం వద్ద కట్టేసిన లేగదూడలు, గొర్రెలు, మేకలపై కుక్కలు దాడిచేసి వాటి ప్రాణాలను తోడేస్తున్నాయని బాధితులు వాపోతున్నారు. ఈ ఘటనలపై అధికారులకు, సర్పంచ్ లకు ఎన్నిసార్లు విన్నవించినా తమ సమస్య పరిష్కారం కావడం లేదంటూ బాధితులు లబోదిబోమంటున్నారు. ఈ సమస్యను ఎలా పరిష్కరించాలో పశు వైద్యాధికారులు, గ్రామ సర్పంచ్ లలో స్పష్టత కొరవడటంతో ఏవిధంగా అరికట్టాలో అర్థం కాని పరిస్థితి నెలకొంది. దీంతో కుక్కల దాడిలో లేగదూడలు, మేకలు, గొర్రెలు ప్రాణాలు కోల్పోతున్న చూస్తూ ఉండిపోవడమే తప్ప ఏమీ చేయలేని పరిస్థితి.

**ఇష్టారాజ్యంగా రోడ్డుపక్కన చనిపోయిన కోళ్లు పారబోత.**

గ్రామాలలో ఉన్న కోళ్లఫారాల యజమానులు చనిపోయిన కోళ్లను ఇష్టారాజ్యంగా రోడ్డుపక్కన వేస్తుండడంతో వాటిని తిని మాంసానికి అలవాటు పడిన కుక్కలు పొలాల వద్ద ఉన్న మూగజీవాలపై దాడి చేసి చంపేస్తున్నాయంటూ రైతులు అంటున్నారు. కుక్కల దాడిలో దూడలు చనిపోయిన ఘటనలు చోటుచేసుకుని ఆవులు పాలు ఇవ్వడం లేదు. దీంతో లక్షలు పెట్టి ఆవులు కొనుగోలు చేసిన పాడి రైతులు నష్టాల పాలవుతున్నారు. ఇప్పటికే మండల కేంద్రం, కొత్తపేట, భైర్ ఖాన్ పల్లి,పాపిరెడ్డి గూడ తో పాటు చాలా గ్రామాలలో కుక్కల దాడిలో లేగ దూడలు, గొర్రెలు,మేకలు ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు చాలా జరిగాయి. తాజాగా కేశంపేట మండల పరిధిలోని పాపిరెడ్డిగూడలో ఈనెల 3న అబ్బి రవికుమార్ కు చెందిన 3లేగ దూడలను కుక్కలు దాడి చేసి చంపాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి కుక్కల బారినుంచి మూగజీవాల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

**రైతులు నష్టపోతున్నారు.**

కోడూరు రాములు, కాకునూరు గ్రామస్తుడు.

గ్రామాల్లో కుక్కల దాడిలో లేగదూడలు,గొర్రెలు,మేకలు తదితర మూగజీవాలు మృత్యువాత పడుతున్న ఘటనలు చాలా జరుగుతున్నాయి. దీంతో రైతులు చాలా నష్టపోతున్నారు. పాడి పరిశ్రమపై ఆధారపడి జీవించే వారు ఆర్థికంగా నష్టపోతున్నారు. ఈ ఘటనలను అధికారుల దృష్టికి తీసుకువెళుతున్నాం. సమస్యకు త్వరగా పరిష్కారం చూపాలి.

**తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నాం**



గ్రామాల్లో కుక్కల వల్ల తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. అవి పొలాల వద ఉన్న లేగ దూడలు, గొర్రెలు, మేకలపై దాడి చేస్తూ చంపేస్తున్నాయి. దూడలు చనిపోవడంతో ఆవులు పాలు ఇవ్వడం లేదు. దీంతో ఆర్థిక అవసరాల కోసం పాడిపై ఆధారపడ్డ మేము ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. అధికారులు చర్యలు తీసుకొని కుక్కల బారినుంచి లేగదూడలను కాపాడాలి.

-నాగిళ్ల కృష్ణ, లింగంధన గ్రామస్తుడు.



# బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న కాట శ్రీనివాస్ గౌడ్

- **బండలగూడలో ఘనంగా తొట్టెల ఊరేగింపు**
- **అమీన్ పూర్ మున్సిపాలిటీలో బద్ది పోచమ్మ-మారెమ్మ అమ్మవార్ల విగ్రహ ప్రతిష్టాపన**

**పటాన్ చెరువిశాలభారతి :** శ్రావణమాసం బోనాల పండుగ సందర్భంగా రామచంద్రపురంలో ఘనంగా నిర్వహించిన బోనాల ఉత్సవంలో పాల్గొని ఐదుగుల్ల పోచమ్మ, నల్ల పోచమ్మ, ఎల్లమ్మ దేవతలను పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం తొట్టెల, ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం డివిజన్ ప్రెసిడెంట్ ఈశ్వర్ సింగ్, సంగారెడ్డి మైనారిటీ ప్రెసిడెంట్ హబీబ్ జానీ, శాంతమ్మ, శ్రీరాములు పీటర్, నవీన్ గౌడ్, సతీష్ గౌడ్, గిరి, సామ్రాట్, నవీన్, రసూల్, పాషా, సంతోష్, జగన్, తదితరులు పాల్గొన్నారు.

**బండలగూడలో తొట్టెల ఊరేగింపు..**

శ్రావణమాసం బోనాల పండుగ సందర్భంగా పటాన్ చెరు పట్టణ పరిధిలోని బండలగూడలో ఛత్రపతి యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన తొట్టెల ఊరేగింపులో పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జయమ్మ, మాజీ ఎంపీటీసీ నాగమణి, మాజీ వార్డ్ మెంబెర్ భాగ్యలక్ష్మి, శివపాల్ సింగ్, రెహమాన్, యూత్ ప్రెసిడెంట్ ప్రహ్లాద్, వైస్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్, సంజయ్ కుమార్, శ్రీనివాస్ గౌడ్, రామ్ రెడ్డి, నరసింహ, శ్రీశైలం, నరసింహ గౌడ్, సాయికుమార్, నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

**శ్రీశ్రీశ్రీ బద్ది పోచమ్మ-మారెమ్మ విగ్రహ ప్రతిష్టాపన..**

అమీన్ పూర్ మున్సిపాలిటీలో బద్ది పోచమ్మమారెమ్మ అమ్మవార్ల విగ్రహ ప్రతష్ఠా మహోత్సవం ఘనంగా జరిగింది. పటాన్ చెరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ రమేష్, మాజీ వార్డ్ మెంబెర్ రవీందర్, ఆశగారి లక్ష్మణ్, ఎన్.నరసింహ, కుమార్, ఆశయ్య, సత్తయ్య, శ్రీరాములు, శ్రీను, కేశవులు, మహేష్, సురేష్, శివ, రాము, మల్లేష్, లక్ష్మణ్, రాజు, వీరయ్య, సి నరసింహ, యాదగిరి, వెంకటేష్, ఏ నరసింహ, నరేష్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.



# మధ్యాహ్నం భోజనకార్మికుల సమస్యలు పరిష్కరించండి

**సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎన్. రాజు డిమాండ్.**

**షాద్ నగర్,విశాలభారతి:** రాష్ట్రవ్యాప్తంగా మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎన్.రాజు డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండలం తహసీల్దార్ అజంఅలీ కి మధ్యాహ్న భోజన కార్మికులతో కలిసి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు పెంచిన వేతనాలను, పెండింగ్ బిల్లులను తక్షణమే చెల్లించాలని అన్నారు. అదేవిధంగా కోడిగుడ్లకు అదనంగా బడ్జెట్ కేటాయించాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని,గ్యాస్ కు సబ్సిడీ ఇవ్వాలని, కొత్త మెనూ సవరించాలని కోరారు.మధ్యాహ్న భోజనం పథకం స్వచ్ఛంద సంస్థలకు ఇవ్వరాదని, వారి డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిచో మధ్యాహ్న భోజన కార్మికుల తో కలిసి పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. మధ్యాహ్న భోజన కార్మికులు రాములు, అక్కమ్మ, కళావతి, సత్తెమ్మ, పావని పాల్గొన్నారు.





# రూ.2 కోట్లతో ఉసికే బావి కల్వర్టు నిర్మాణ పనులకు శంకుస్థాపన

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**పటాన్ చెరు/అమీన్ పూర్విశాల భారతి :** దశాబ్ద కాలంగా అపరిష్కృతంగా ఉన్న ఉసికే బావి కల్వర్టు నిర్మాణ పనులకు శాశ్వత పరిష్కారంగా రెండు కోట్లతో రూపాయలతో శంకుస్థాపన చేసినట్టు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని నవ్య కాలనీ, గ్రీన్ మెడోస్, గ్రీన్ ఫీల్డ్ కాలనీలలో రెండు కోట్ల 95 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..14వ వార్డు పరిధిలోని ఉసికే బావి నుండి రామచంద్రాపురం డివిజన్ నుండి జాతీయ రహదారికి అనుసంధానం చేసే విధంగా శాశ్వత ప్రాతిపదికన రెండు కోట్ల రూపాయలతో నూతన కల్వర్టు నిర్మాణ పనులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే సుమారు 30 కాలనీలకు పైగా ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. మున్సిపల్ నిధులతో పాటు ప్రత్యేక నిధుల ద్వారా అన్ని కాలనీలలో మౌలిక వస్తువుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, కౌన్సిలర్లు కవిత శ్రీనివాస్ రెడ్డి, కృష్ణ, చంద్రకళ గోపాల్, బాలమణి బాలరాజు, ప్రమోద్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు యూనూస్, బీరంగూడ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయం కమిటీ చైర్మన్ తులసి రెడ్డి, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

**పటాన్ చెరులో యుజీడీ, సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన..**

పటాన్ చెరు డివిజన్ పరిధిలో మౌలిక వసతుల కోసం కల్పనకు ప్రణాళిక బద్ధంగా నిధులు కేటాయిస్తూ, అభివృద్ధి పథంలో ముందుకు తీసుకొని వెళుతున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. డివిజన్ పరిధిలోని భాష్యం స్కూల్ సమీపంలో 42 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న యుజిడి పనులు, కుమ్మరి బస్తీలో 16 లక్షల రూపాయలతో చేపట్టనున్న సిసి రోడ్ల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ జెడ్పిటిసి మాణిక్యం, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# అమరవీరులను స్మరించుకుందాం

- **అమృత వాటిక నిర్మించుకుందాం**
- **బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి.**
- **షాద్ నగర్ పట్టణంలో పిడికెడు మట్టి సేకరణ కార్యక్రమం**

**షాద్ నగర్,విశాలభారతి:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో "నా భూమినా దేశం" కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటి నుండి పిడికెడు మట్టి సేకరించి అమరవీరులను స్మరించుకుంటూ ఢిల్లీలో అమృత వాటిక నిర్మించాలని తలపెట్టినట్లు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా బిజెపి నాయకులు సోమవారం షాద్ నగర్ పట్టణం ఆర్టీసి కాలనీలో మల్చలం మురళి నాయకత్వంలో ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, మట్టి సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ 75 సంవత్సరాల క్రితం మన తాతలు, ముత్తాతలు విదేశీయుల బానిసత్వంలో అనేక కష్టాలను అనుభవించారని ఆ సందర్భంలో మన అమరులు 1857 నుండి మొదటి స్వాతంత్ర పోరాటాన్ని తిరుగుబాటు చేసుకుంటే 90 సంవత్సరాల సుధీర్ఘ కాలం తర్వాత స్వాతంత్రం తెచ్చుకున్నామని అన్నారు. స్వతంత్ర అమరవీరుల చరిత్ర ను నేటి యువతరానికి తెలియచేయాలనే సంకల్పంతో అజాదీక అమృత్ మహోత్సవాలలో భాగంగా దేశ వ్యాప్తంగా ప్రతి ఇంటి నుండి పిడికెడు మట్టిని సేకరించి అక్టోబర్ 29న ఢిల్లీలో అమరవీరులను స్మరించుకుంటూ అమృత వాటిక నిర్మించనున్నారని అదేవిధంగా 7500 చెట్లతో స్మృతి వనం ఏర్పాటు చేయనున్నారని అన్నారు. 2047 వరకు స్వతంత్రం ఏర్పడి 100 సంవత్సరాల అమృత కాలంలో భారత దేశం అభివృద్ధి చెందిన దేశంగా ఎదగాలనేది మోడీ లక్ష్యమని, ఇందులో విద్యార్థులది ముఖ్యమైన పాత్ర ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ విద్యావేత్త వంగూరి గంగిరెడ్డి, వంశీ కృష్ణ, చెట్ల వెంకటేష్,మఠం ఋషికేష్, హరి భూషణ్ తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ పార్టీలో చేరిన రుద్రారం యువకులు

- **సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే జీఎంఆర్**

**పటాన్ చెరువిశాలభారతి :** బంగారు తెలంగాణ రూప కల్పనలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు మండలం రుద్రారం గ్రామానికి చెందిన 40 మంది యువకులు ఆదివారం సాయంత్రం ఎమ్మెల్యే జీఎంఆర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం సీఎం కేసీఆర్ నాయకత్వంలో అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నారని తెలిపారు. ప్రతి గ్రామాన్ని అభివృద్ధికి ప్రత్యేకంగా తీర్చిదిద్దుతున్నారని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన యువకులు బంగారు తెలంగాణలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాండు, రుద్రారం గ్రామ సర్పంచ్ సుధీర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటరెడ్డి, గూడెం మధుసూదన్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, వీర కుమార్, యువకులు పాల్గొన్నారు.

**సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసీ అందచేసిన**



**ఎమ్మెల్యే జీఎంఆర్..**

ఆపత్కాల సమయంలో నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని బండ్లగూడకు చెందిన బాయమ్మ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతోంది. మెరుగైన వైద్యం కోసం స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ద్వారా సీఎంఆర్ఎఫ్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు మంజూరైన రెండు లక్షల రూపాయల ఎల్ఓసి పత్రాన్ని బాయమ్మ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే జిఎంఆర్ అందచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాజు, వెంకటేష్ గౌడ్, అశోక్, భాస్కర్ గౌడ్, పాల్గొన్నారు.




# అన్ని వర్గాల అభివృద్ధి ధ్యేయం

**ప్రభుత్వ విప్ గాంధీ**

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాలకు చెందిన వారి అభివృద్ధి కోసం పనిచేస్తుందని ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే అరికపూడి గాంధీ అన్నారు. సోమవారం శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని గోపి నగర్ కాలనీలో స్టేట్ సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్ పర్సన్ రాగం సుజాత నాగేందర్ యాదవ్ ఆధ్వర్యంలో సొంత ఖర్చులతో నిర్మించిన అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ ను చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి, కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్,రాగం సుజాత యాదవ్ లతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల చేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రూ.30 లక్షల సొంత నిధులతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనం నిర్మించడం చాలా గొప్ప విషయమని, ఎంతోమందికి స్ఫూర్తిదాయకంగా రాగం సుజాత,నాగేందర్ యాదవ్ నిలిచారన్నారు.అనంతరం ఎంపీ,ఎమ్మెల్యే,కార్పొరేటర్లను జన చైతన్య ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ అధ్యక్షులు శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు,వార్డ్ మెంబర్లు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# యువకుని వైద్యానికి వీర్లపల్లి ఆపన్న హస్తం

**గాయపడ్డ నిరుద్యోగి నవీన్ కు రూ.20 వేలు అందజేసిన వీర్లపల్లి శంకర్.**

**షాద్ నగర్,విశాలభారతి:** ఆపదలో ఉన్న నిరుపేదలకు తనవంతు సాయం అందిస్తానని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ బాధితులకు భరోసా ఇచ్చారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి తలకు బలమైన గాయాలు తగిలి తలకు ఆపరేషన్ చేయాలని వైద్యులు సూచించడంతో ఆర్థిక భరోసా లేక తల్లడిల్లుతున్న నిరుపేద కుటుంబానికి చెందిన షాద్ నగర్ పట్టణంలోని ఈశ్వర్ కాలనీకి చెందిన యువకుడు నవీన్ కు వీర్లపల్లి శంకర్ అండగా నిలిచారు. శంషాబాద్ అర్బన్ ఆసుపత్రిలో సోమవారం నవీన్ ను పరామర్శించారు. అంతేకాదు నవీన్ సోదరుడు నరేష్ కు 20వేల రూపాయల నగదును తక్షణ సహాయంగా అందించారు. ఆసుపత్రి వర్గాలతో వీర్లపల్లి శంకర్ మాట్లాడి నవీన్ ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఎట్టి పరిస్థితుల్లో నవీన్ కు మంచి వైద్యాన్ని అందించి అతడు క్షేమంగా ఇంటికి చేరే విధంగా చూడాలని కోరారు. ఇలాంటి నిరుపేద యువకుడికి ఆసుపత్రి వర్గాలు దయతో నాణ్యమైన సేవలు అందిస్తే మంచిగా ఉంటుందని వారిని కోరారు. మెరుగైన వైద్యం అందించి ఆ పేద కుటుంబాన్ని ఆదుకోవాల్సిందిగా కోరారు. నవీన్ కోసం ప్రజలు మానవత వాదులు ఇస్తున్న ప్రతి రూపాయి ఎంతో విలువైందని ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం కనీస మానవ ధర్మం అని వీర్లపల్లి శంకర్ అన్నారు. తన తరఫున 20వేల రూపాయలు ఆర్థిక సాయం చేస్తున్నట్టు తెలిపారు. వీర్లపల్లి శంకర్ వెంట పట్టణ ఏడవ వార్డు నాయకుడు కొప్పునూరు ప్రవీణ్, రమేష్, రాజు, రవి, మోహన్ తదితరులు ఉన్నారు.



# డాక్టర్ పీవీ సత్యనారాయణకు ప్రతిష్ఠాత్మక ఎంఎస్ స్వామినాథన్ అవార్డు

- ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ప్రిన్సిపల్ సైంటిస్టుగా సత్యనారాయణ
- హైబ్రిడ్ వరి వంగడాల అభివృద్ధిలో కృషికి గుర్తింపు
- రాజేంద్రనగర్ ఐసీఏఆర్ ప్రాంగణంలో అవార్డు ప్రదానోత్సవం



హైదరాబాద్,విశాలభారతి:
202122 సంవత్సరానికి ప్రతిష్ఠాత్మక 8వ డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ అవార్డును రాగోలులోని ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వ్యవసాయ పరిశోధనా కేంద్రం ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ పీవీ సత్యనారాయణకు అందించారు. రిటైర్డ్ ఐసీఏఆర్ ఎంప్లాయీస్ అసోసియేషన్ (రికార్), నూజివీడు సీడ్స్ లిమిటెడ్ (ఎన్ఎస్ఎల్) సంయుక్తంగా ఏర్పాటుచేసిన ఈ ద్వైవార్షిక జాతీయ అవార్డు కింద రూ.2 లక్షల నగదు, బంగారు పతకం ఇచ్చారు. ఆగస్టు 2న డాక్టర్ ఎ.పద్మరాజు అధ్యక్షతన జరిగిన అవార్డు ఎంపిక కమిటీ బి.పి.హెచ్, బి.ఎల్.బి, బ్లాస్ట్, ముంపు, లవణీయతలను నిరోధించే.. సన్నరకం, మొత్తం భారతదేశంలో ప్రభావం చూపిన హైబ్రిడ్ వరి వంగడాలను అభివృద్ధి చేయడంలో చేసిన కృషికి డాక్టర్ పి.వి.సత్యనారాయణను ఎంపిక చేసింది.
ప్రస్తుతం రాగోలులోని ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రిన్సిపల్ సైంటిస్టుగా పనిచేస్తున్న డాక్టర్ పి.వి.సత్యనారాయణ బెస్ట్ గోల్డెన్ జూబ్లీ ఏఐసీఐపీ సెంటర్ అవార్డు 2015కు టీమ్ లీడర్‌గా జాతీయ అవార్డు తో పాటు అనేక అవార్డులు, గౌరవాలు అందుకున్నారు.
ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ (ఐసీఏఆర్) ఆదర్శాలు, లక్ష్యాల ఆధారంగా వ్యవసాయ ప్రయోజనాలను నెరవేర్చడానికి రిటైర్డ్ ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ (రికారియా) 1997 లో ఏర్పడింది. దాని సభ్యుల అనుభవం సహాయంతో ప్రభుత్వ సంస్థలు, ఎన్జీఓలు, ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు, వ్యవసాయ సంఘాలతో కలిసి పనిచేస్తుంది. ఐసీఏఆర్ కు చెందిన రిటైర్డ్ సిబ్బంది.. ఈ అసోసియేషన్ శాస్త్రీయ, విస్తరణ సంస్థలకు రిసోర్స్ పర్సన్ల సమూహంగా కూడా సేవలందిస్తోంది. వ్యవసాయ సమాజం, సాధారణ ప్రజలలో శాస్త్ర సాంకేతిక అభివృద్ధిపై అవగాహన కలిగిస్తుంది. ప్రస్తుతం ఈ అసోసియేషన్ లో 500 మంది సభ్యులున్నారు.
నూజివీడు సీడ్స్ లిమిటెడ్ (ఎన్ఎస్ఎల్) భారత దేశంలోని అతిపెద్ద భారతీయ విత్తన కంపెనీ. ఇది మన దేశంలో సుమారు 50 సంవత్సరాలుగా పనిచేస్తోంది. దాదాపు అన్ని వ్యవసాయ వాతావరణ పరిస్థితులలో దేశవ్యాప్తంగా ఉన్న బ్రీడింగ్ స్టేషన్లలో 30కి పైగా పంటలలో పంట మెరుగుదల ప్రాజెక్టులను ఎన్ఎస్ఎల్ చేపడుతోంది. ఎన్ఎస్ఎల్ బ్రీడింగ్ కార్యక్రమాల ద్వారా అభివృద్ధి చేసిన రకాలు / సంకరజాతులు వాటి ఔన్నత్యం, అనుకూలతను నిర్ధారించడానికి దేశవ్యాప్తంగా వందలాది ట్రయల్ ప్రదేశాలలో బాగా పరీక్షిస్తారు. ఎన్ఎస్ఎల్ 15 మిలియన్ల మందికి పైగా రైతులకు నాణ్యమైన విత్తనాలను సరఫరా చేస్తుంది. ఈ ప్రతిష్టాత్మక అవార్డుకు ఎన్ఎస్ఎల్ స్పాన్సర్‌గా వ్యవహరిస్తోంది.



# ముదిరాజులకు చట్టసభలో ప్రాధాన్యత కల్పించాలి

**శేరిలింగంపల్లి ముదిరాజ్ జర్నలిస్టుల సంఘం భేటీ**

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** తెలంగాణ రాష్ట్రంలోని ముదిరాజ్ కులస్తులకు అన్ని రాజకీయ పార్టీలు జనాభా ప్రాతిపదికన చట్టసభల్లో సముచిత స్థానం శేరిలింగంపల్లి ముదిరాజ్ జర్నలిస్టుల సంఘం డిమాండ్ చేసింది. శేరిలింగంపల్లి నియోజకవర్గం లో జర్నలిస్టులుగా పని చేస్తున్న ముదిరాజ్ జర్నలిస్టులు సోమవారం సమావేశమయ్యారు.ఈ మేరకు శేరిలింగంపల్లి ముదిరాజ్ జర్నలిస్టులు చర్చించుకున్న తర్వాత ముదిరాజ్ జర్నలిస్టుల కమిటీ ఏర్పాటు చేశారు. ముదిరాజ్ జర్నలిస్టుల సలహాదారుడుగా జి.శ్రీనివాస్ ముదిరాజ్, అధ్యక్షుడుగా పి.నరసింహులు ముదిరాజ్,జనరల్ సెక్రెటరీ కే. అనిల్ కుమార్ ముదిరాజ్, ఉపాధ్యక్షులు ఏ.శంకర్ ముదిరాజ్, శివకుమార్ ముదిరాజ్,జాయింట్ సెక్రెటరీ బి.నాగరత్నం ముదిరాజ్, ప్రణయ్ ముదిరాజ్, కోశాధికారి ఆర్.సతీష్ ముదిరాజ్, కార్యనిర్వాహక కార్యదర్శి ఎల్.వెంకటేష్ ముదిరాజ్, సభ్యులు వరుణ్ ముదిరాజ్, విజయ్ ముదిరాజ్, సతీష్ ముదిరాజ్, రవిశంకర్ ముదిరాజ్ లు నియమితులయ్యారు. అనంతరం అధ్యక్షుడు నరసింహులు ముదిరాజ్, మాట్లాడుతూ ముదిరాజ్ జర్నలిస్టుల కమిటీ ఏర్పాటు చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు.అలాగే అన్ని రాజకీయ పార్టీలు ముదిరాజ్లకు చట్టసభలలో ప్రాధాన్యత కల్పించకపోవడంతో చాలా బాధ కలిగించిందన్నారు. ముదిరాజులు అందరూ ఏకమై అన్ని రాజకీయ పార్టీలకు జనాభా ప్రతిపాదికన ప్రకారం ముదిరాజులకు చట్టసభలలో అవకాశం కల్పించాలని మా కమిటీ ద్వారా డిమాండ్ చేస్తున్నామని స్పష్టం చేశారు. అలాగే శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ముదిరాజ్ భవనం కోసం కృషి చేస్తామని తెలియజేశారు.

# రామచంద్రాపురం, బండలగూడలో బోనాల జాతర

**పాల్గొన్న నీలం మధు ముదిరాజ్**

**పటాన్ చెరువిశాలభారతి:** రామచంద్రాపురం పట్టణం మందుమూల ఐదుగుళ్ల పోచమ్మ జాతరకు ఎన్ఎంఆర్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు నీలం మధు ముదిరాజ్ పాల్గొన్నారు. నీలం మధుకు జాతర నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. అమ్మవారికి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం నీలం మధు ముదిరాజ్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కర్కే సత్యనారాయణ, గారెల శ్రీశైలం, ఎకె ఫౌండేషన్ ఛైర్మన్ ఖదీర్, రవిచారి, బాల్ రాజ్, మహేందర్ రెడ్డి, రవిగౌడ్, శాంతమయ్య, కుమార్, కిషోర్, పృథ్వి, రవికుమార్, శ్రీకాంత్, కృష్ణ,మూర్తి, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



**బండలగూడలో నల్ల పోచమ్మ జాతర..**
శ్రావణమాసం బోనాల పండుగ సందర్భంగా పటాన్ చెరు డివిజన్ పరిధిలోని బండ్లగూడ పరిధిలో శ్రీశ్రీశ్రీ నల్ల పోచమ్మ దేవాలయంలో నీలం మధు ముదిరాజ్ ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారిని బోనాల జాతరను ఘనంగా నిర్వహించారు. బోనాల ఉత్సవాలలో పాల్గొన్న నీలం మధుకు నిర్వాహకులు గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జంగులు, పృథ్వి గౌడ్, రాజు గౌడ్, శ్రీనివాస్ గౌడ్, మధు, షఫీ, రాజేష్, శ్రీశైలం, భాస్కర్, విజయ్,సాయి, జాతర నిర్వాహకులు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ లో ముగిసిన సర్వసభ్య సమావేశం



**బోడుప్పల్,విశాలభారతి:** బోడుప్పల్ నగర పాలక సంస్థలో సోమవారం మేయర్ సామల బుచ్చిరెడ్డి అధ్యక్షతన 15 అంశాలతో కూడిన ఎజెండాతో ప్రారంభించి చర్చ అనంతరం ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. ఈ ఎజెండాలో నూతన బీటీ. సిసి రోడ్లు కు 22.65 కోట్లు. పాలు పార్కుల ప్రహరీ నిర్మాణాలకు గాను 90 లక్షలు . పార్కులో గ్రీనరీ అభివృద్ధి కొరకు 3.18 కోట్లు. నూతన డ్రైనేజీ కొరకు 4.73 కోట్లు. హై మస్ట్ లైటింగ్ ఏర్పాట్లు మరియు ఇతర నిర్వాహణకు గాను 4.04 కోట్లు కేటాయించడం జరిగింది. అభివృద్ధి కి మొత్తముగా 35.00 కోట్ల నిధులు కేటాయించడం జరిగింది. బోడుప్పల్ ప్రధాన చెరువులను బోడుప్పల్ ప్రధాన మాస్టర్ ప్లాన్ రోడ్లకు అభివృద్ధి చేయుటకు రోడ్ డెవలప్మెంట్ ప్లాన్ చేయుటకు అనువైన ఏజెన్సీ నియామకం కొరకు తీర్మానములు ఆమోదించింది. అలాగే అంగన్వాడి. ప్రభుత్వ పాఠశాలల చిన్నచిన్న రిపేర్లకు. ఆత్మనిర్భర వార్డులలో (10.17) శాస్త్రీయ పద్ధతిలో చెత్త సేకరణ అవసరమైన చర్యల కొరకు పారిశుద్ధ్య విభాగంలో వాహనాల నిర్వహణ కొరకు తీర్మానం ఆమోదించింది. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్. కార్పొరేటర్లు. కోఆప్షన్ సభ్యులు. మేనేజర్ మంజులత. మున్సిపల్ అధికారులు. ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం,పోలీసులపై ప్రజలకు నమ్మకం పోయింది

**ప్రజలకు భద్రత కరువైందన్న వీర్లపల్లి శంకర్**

**షాద్ నగర్,విశాలభారతి:**తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం, పోలీసు శాఖపై ప్రజలకు నమ్మకం పోయిందని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ ఎల్బీనగర్ హత్య ఘటనకు సంబంధించి షాద్ నగర్ నియోజకవర్గం కొందుర్గు మండలానికి చెందిన పృథ్విగౌడ్ హత్యకు గురికావడం అతన్ని నేరెళ్ల చెరువుకు చెందిన శివకుమార్ హతమార్చడం పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణలో శాంతిభద్రతలు కరువయ్యాయని వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం కొందుర్గులో జరిగిన ఆందోళన కార్యక్రమానికి వీర్లపల్లి శంకర్ హాజరై మీడియాతో మాట్లాడారు. పృథ్విగౌడ్ ఆమె అక్క సంఘవిపై విచక్షణారహితంగా కత్తితో దాడికి పాల్పడ్డ శివకుమార్ ను అత్యంత కఠినంగా శిక్షించాలని అన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు రోజు రోజుకు దిగజారిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పోలీసులు ప్రజలను రక్షించడం వదిలేసి ప్రభుత్వ పెద్దలను రక్షిస్తున్నారని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఈ దాష్టికాలు ఇలాగే కొనసాగితే ప్రజలు తిరగబడే రోజు మరి ఎంతో దూరం లేదని ఆయన అన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పిల్లర్ నెం.86, కెనరా నగర్ లో "ప్రెస్టేజ్ ఎక్స్లూజివ్ స్టోర్" ను మేయర్ జక్క వెంకట్ రెడ్డి కార్పొరేటర్ అమర్ సింగ్ కలిసి ప్రారంభించారు. ఆనంతరం షాపు యాజమాన్యమైన ఉమా మాధవరెడ్డి లకు శుభాకాంక్షలు తెలిపారు.





# స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలవండి

**పటాన్ చెరువిశాల భారతి :** రాబోయే ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలవాలని బీసీ సంఘాల నుంచి ఎన్ఎంఆర్ యువసేన వ్యవస్థాపకులు, యువనేత నీలం మధు ముదిరాజ్ పై వత్తిడి పెరుగుతోంది. పార్టీలను పక్కనపెట్టి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసినా తామంతా కష్టపడి గెలిపించుకుంటామని భరోసా ఇస్తున్నారు. అన్ని వర్గాల నుంచి నీలం మధుకు మద్దతు లభిస్తోంది. ఇందులో భాగంగా సోమవారం పటాన్ చెరు మండలం రామేశ్వరం బండ, గుమ్మడిదల గ్రామాల నుండి సబ్బండ వర్గాలు నీలం మధును కలిసి తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు. పటాన్ చెరు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎట్టి పరిస్థితుల్లోను పోటీ చేయాల్సిందేనని వారు తెలిపారు. పార్టీల టికెట్లను పక్కనపెట్టి ఈసారి సబ్బండ వర్గాల తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయాల్సిందే అంటూ ఘంటాపథంగా కోరుతున్నారు. నియోజకవర్గంలో నుంచి వివిధ గ్రామాల నుంచి అన్ని కుల సంఘాలకు సంబంధించిన ప్రజలు నీలం మదును కలిసి తమ మద్దతును తెలుపుతున్నారు. పార్టీలకతీతంగా నీలం మధు ముదిరాజ్ కి మద్దతు ఇచ్చి గెలిపించుకుంటామని ఏకగ్రీవ తీర్మానం చేస్తున్నారు.



**మీ అభిమానానికి కృతజ్ఞతలు..**

**త్వరలో నిర్ణయం ప్రకటిస్తా**

**నీలం మధు ముదిరాజ్**

తనపై అభిమానం చూపుతూ, తనకు మద్దతు ప్రకటిస్తున్న వారందరికీ కృతజ్ఞతలు. ఎన్నికల్లో పోటీ చేయాల్సిన విషయంలో త్వరలోనే నిర్ణయాన్ని ప్రకటిస్తానని నీలం మధు ముదిరాజ్ తెలిపారు. సామాజిక న్యాయమే లక్ష్యంగా బీసీ సబండవర్గాల ప్రజలు ఏకం కావలసిన అవసరం ఉందన్నారు. ప్రజల ఆలోచనకు అనుగుణంగా ఎన్నికల బరిలో ఉంటానని, త్వరలో తన కార్యచరణను ప్రకటిస్తానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గుమ్మడిదల నాయకులు డి.నర్సింలు, మత్స శాఖ అధ్యక్షులు కె.ఆంజనేయులు, ధనంజయ్, యాదకిషన్, పాండు, కృష్ణ, పోచయ్య, సుభాష్, శ్రీశైలం, నాగయ్య, రామేశ్వరంబండ నాయకులు మన్నే ఆంజనేయులు, సురేష్, బిక్షపతి, గడ్డమీద రవి,ప్రవీణ్, విష్ణు, జనార్ధన్, నాగరాజు, హరీష్ గౌడ్, శ్రీనివాస్, అశోక్, మహేష్, శివ శంకర్, గోవర్ధన్,దినేష్, విక్రమ్ గౌడ్, నర్సింగ్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోలియం ట్యాంకర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

**మరణించిన యూనియన్ సభ్యుడికి 1,90,000/- సహాయం.**



**మేడిపల్లి,విశాలభారతి:** తెలంగాణ పెట్రోలియం ట్యాంకర్స్ డ్రైవర్స్,క్లీనర్స్,వర్కర్స్ యూనియన్ చర్లపల్లి అధ్యక్షుడు ఉదయ్ కుమార్ (బాబు) ఆధ్వర్యంలో తమ సహచర డ్రైవర్ కావలి కుమార్ ఆకస్మిక మరణంతో తమను కలిసి వేసిందని,తమ యూనియన్ ఆధ్వర్యంలో సభ్యులందరూ సమిష్టిగా పోగుచేసి 1,90,000 రూపాయలను కావలి కుమార్ కుటుంబ సభ్యులకు తమ వంతు సహాయంగా అందించి అండగా నిలిచారు.ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షుడు ఉదయ్ కుమార్ మాట్లాడుతూ తోటి స్నేహితుడు మరణించడం తీరని లోటనే వారి కుటుంబానికి యూనియన్ సభ్యులందరూ భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో అండగా ఉంటామని,ఈ సందర్భంగా యూనియన్ సభ్యులందరికీ మనలో ఒకడిగా సహాయ సహకారం చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.తమకు ఆర్థిక శుభాకాంక్షలు తెలిపినందుకు కావలి కుమార్ కుటుంబ సభ్యులు యూనియన్ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.



# బీసీలకు అడుగడుగునా అన్యాయమే..

**బిసి కులా సంఘాల జేఏసీ చైర్మన్**
**కుందారం గణేష్ చారి..**

**హైదరాబాద్,విశాల భారతి:** జనాభాలో 60 శాతం పైబడి ఉన్న బీసీలకు అడుగడుగునా అన్యాయమే జరుగుతుందని బిసి కులా సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి అన్నారు. దేశ చరిత్రలో అన్ని రాజకీయ పార్టీలు కూడా బీసీలను ఓటు బ్యాంకు గానే వాడుకుంటున్నాయని మండిపడ్డారు. సోమవారం రామంతపూర్ లోని పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం ఆవరణలో బీసీ సంఘాలు, విశ్వబ్రాహ్మణ సంఘాల ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కుందారం గణేష్ చారి హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక బిసి ఓట్లు ఉన్న ఇప్పటివరకు బీసీలకు ఎలాంటి పదవులు పథకాలు రాలేదన్నారు. బీసీల జనగణన జరిగితే రిజర్వేషన్లు పెంచవలసి వస్తుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలను గుర్తించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో జంతువులకు లెక్కలు ఉన్నప్పుడు బీసీ జనానికి మాత్రము లెక్కలు లేకపోవడం అన్యాయమన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాజకీయంగా బీసీలకు అవకాశం కల్పిస్తుందో ఆ ప్రభుత్వానికి మద్దతు ఉంటుందని, అలానే రాష్ట్రంలో బీసీ ముఖ్యమంత్రి ప్రకటించి 60% బీసీలకు ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం కల్పించే పార్టీలను గుర్తించాలని సూచించారు.

**10న బీసీ సింహ గర్జన..**

సామాజిక న్యాయం.. సంబ్బండ వర్గాలకు రాజ్యాధికారం దక్కాలని.. మేమెంతో మాకు అంత..రాజకీయ వాటా దక్కాలని..ఓటు మనదే సీటు నినాదంతో సెప్టెంబర్ 10న హైదరాబాద్ సరూర్నగర్ స్టేడియంలో జరిగే బీసీ సింహ గర్జన సభకు భారీగా తరలిరావాలని కుందారం గణేష్ చారి పిలుపునిచ్చారు. ఈ సింహ గర్జనకు ఇప్పటికే 136 బీసీ కుల సంఘాలకు ఆహ్వానం పంపినట్లు తెలిపారు. లక్షలాదిగా బీసీ ప్రజానీకం హాజరై సభను విజయవంతం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేశం, భాస్కరాచారి, వెంకటాచారి, కుమార చారి, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా గంగ తెప్పోత్సవం

**హైదరాబాద్,విశాల భారతి:** బోనాలు జలపందిరిలు పోతరాజుల వీరంగాలు కళాకారుల నృత్యాలు యువత కేరింతల మధ్య గంగా తెప్పోత్సవం శోభాయాత్ర మల్కాజ్గిరి లో అంగరంగ వైభవంగా జరిగింది. భారీగా హాజరైన గంగపుత్రులు సఫిల్ గూడ మినీ ట్యాంక్ బండ్ వద్దకు చేరుకొని అమ్మవారికి బోనాలు సమర్పించి గంగా తెప్పోత్సవాన్ని చెరువులోకి వదిలారు. అనంతరం గంగపుత్ర చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షులు మంగళి పల్లి శంకర్ మాట్లాడుతూ మల్కాజ్గిరి నియోజకవర్గంలో 50 వేలకు పైగా గంగపుత్రులు ఉన్నందున అన్ని రాజకీయ పార్టీలు అసెంబ్లీ స్థానాన్ని గంగపుత్రులకే కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ వేడుకల్లో బిజెపి నాయకులు సాయి, శ్యాంసుందర్, గంగపుత్ర చైతన్య సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కైరం కొండ నర్సింగ్, పూస శ్రీనివాస్, దీపక్ గంగపుత్ర, ప్రవీణ్, దేవరాజు, శేఖర్ గంగపుత్ర తో పాటు గంగపుత్ర సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణకార వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేయాలె..

**ముషీరాబాద్,విశాల భారతి:** స్వర్ణకారుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణకార వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర స్వర్ణకార సంఘం డిమాండ్ చేసింది. స్వర్ణకారుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఇందిరాపార్క్ ధర్నా చౌక్ లో నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు వింజమూరు రాఘవచారి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కార్పొరేట్ జ్యువెలరీ షాపుల మూలంగా స్వర్ణకారులు ఉపాధిని కోల్పోయి రోడ్డు పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.స్వర్ణవృత్తి చేస్తూ అకాల మరణం పొందిన స్వర్ణకారులకు 5 లక్షల ఎక్స్ గ్రేషియాను మంజూరు చేయాలని, స్వర్ణకారులకు 5వేలు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తమ సమస్యలను పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు రామదాసు లక్ష్మణ చారి,రవి ప్రశాంత్ చారి, రాగి పణి సతీష్, నాగరాజు, పోతులూరి చారి, శ్రీకాంత్, సంతోష్ కుమార్, బాల బ్రహ్మాచారి, మునిగంటి సతీష్, భీష్మాచారి, హరి ప్రసాద్, శ్రీహరి, వెంకట చారి, ప్రవీణ్, వినోద్ కుమార్, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# 7న కొర్వి కృష్ణస్వామి జయంతి మహోత్సవం

**హైదరాబాద్,విశాల భారతి:** తొలి మాజీ మేయర్ స్వర్గీయ కొరివి కృష్ణస్వామి ముదిరాజ్ 130వ జయంతి సందర్భంగా సెప్టెంబర్ 7న బోయిగూడా లోని ముదిరాజ్ భవన్ లో జయంతి మహోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ పేర్కొంది. కొరివి కృష్ణస్వామి ముదిరాజ్ పేరు మీద సేవలందిస్తున్న ముదిరాజులకు సన్మాన కార్యక్రమం ఉంటుందని సదానంద్ ముదిరాజ్, గొడుగు అంజనేయులు ముదిరాజ్, దివాకర్ ముదిరాజ్, మోహన్ రావు ముదిరాజ్, పొట్లకాయల వెంకటేశ్వర్లు ముదిరాజ్, మంద శ్రీనివాసులు ముదిరాజ్ తదితరులు తెలిపారు. కృష్ణస్వామి జయంతి ఉత్సవాలకు ముదిరాజులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.